మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :107 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 13-09-2024 పేజీలు :4 వెల : 2రూ



# సీతారాం ఏచూరి కన్నుమూత

**నమస్తే హైదరాబాద్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూశారు. శ్వాసకోశ సంబంధిత, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆగస్ట్ 19 నుంచి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్సం పొందుతున్నారు. వెంటిలేటర్‌పై ఆయనకు వైద్యులు చికిత్స అందించారు. చివరికి ఆయన పరిస్థితి విషమించడంతో సెప్టెంబర్ 12 గురువారం తుది శ్వాస విడిచారు. తీవ్ర జ్వరంతో బాధపడుతున్న సీతారాం ఏచూరి ఆగస్టు 19న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. ఆయన 25 రోజులుగా చికిత్స పొందుతున్నారు. 72 ఏళ్ల ఏచూరి సీపీఎం నేతకు ఇటీవల క్యాటరాక్ట్ ఆపరేషన్ కూడా జరిగింది. డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ గౌరి నేతృత్వంలో వైద్య బృందం ఆయనకు చికిత్స అందించింది. అయితే ఇన్‌ఫెక్షన్ తొలగించేందుకు ఉపయోగించిన మందులు పనిచేయకపోవడంతో జపాన్ నుంచి ప్రత్యేక మందులు కూడా తెప్పించారు. ఢిల్లీలోని ఎయిమ్స్ చికిత్స పొందుతున్న ఆయన ఇవాళ తుది శ్వాస విడిచారు. దీంతో కమ్యూనిస్ట్ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

సీతారాం ఏచూరి 1952 ఆగస్టు 12న చెన్నైలో జన్మించారు. అతను హైదరాబాద్‌లో పెరిగాడు. పదో తరగతి వరకు ఆల్ సెయింట్స్ హైస్కూల్లో చదివారు. 12వ పరీక్షలో దేశంలోనే ప్రథమ ర్యాంక్ సాధించారు. 1969 తెలంగాణ ఉద్యమం సమయంలో ఢిల్లీ చేరుకున్నారు. ఏచూరి ఢిల్లీలోని ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో అడ్మిషన్ తీసుకున్నారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (%జదీూజు%) హయ్యర్ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ వన్ సాధించారు. అతను ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో మొదటి ర్యాంక్‌తో ఎకనామిక్స్‌లో తన బిఎ (ఆనర్స్) పూర్తి చేశారు. ఆ తర్వాత జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) నుంచి ఆర్థికశాస్త్రంలో ఎంఏ చేశారు. పీహెచ్‌డీ కోసం జేఎన్‌యూలో అడ్మిషన్ తీసుకున్నారు. అయితే 1975లో ఎమర్జెన్సీ సమయంలో అరెస్టయినందున పూర్తి చేయలేకపోయారు.

1974లో భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ)లో చేరిన ఏచూరి ఒక సంవత్సరం తరువాత అతను కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) లో చేరారు. 1975లో సిపిఎంలో చేరారు. వరుసగా మూడుసార్లు జాతీయ ప్రధాన కార్యదర్శి అయ్యారు. ఎమర్జెన్సీ తర్వాత, అతను ఒక సంవత్సరంలో (1977-78) మూడుసార్లు %జీచీఖ% స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కేరళ, బెంగాల్ నుండి కాకుండా %హాఖీ×% జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన మొదటి వ్యక్తిగా నిలిచారు.

ఏచూరి 1984లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీకి ఎన్నికయ్యారు. 1986లో ఎస్ఎఫ్ఐ నుంచి వైదొలిగారు. ఆ తర్వాత 1992లో జరిగిన పద్నాలుగో జాతీయ సమావేశాల్లో పొలిట్‌బ్యూరోకు ఎన్నికయ్యారు. ఏచూరి జూలై 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 19 ఏప్రిల్ 2015న సీపీఐ(ఎం) ఐదవ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఏప్రిల్ 2018లో మళ్లీ సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఏప్రిల్ 2022లో, ఏచూరి మూడోసారి సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.

ఏచూరి భార్య సీమా చిస్తీ వృత్తిరీత్యా జర్నలిస్టు. తన భార్య తనకు ఆర్థికంగా సహకరిస్తుందని ఏచూరి ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అతని మొదటి వివాహం వీణా మజుందార్ కుమార్తె ఇంద్రాణి మజుందార్‌తో జరిగింది. ఈ వివాహంలో అతనికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఏచూరి కుమారుడు ఆశిష్ ఏప్రిల్ 22, 2021న 34 ఏళ్ల వయసులో %జూ౦×ణ%-19 కారణంగా మరణించారు.

## విద్యార్థి నేతగా రాజకీయాల్లోకి..

## ఏచూరి జీవిత విశేషాలు



**వెబ్ డెస్క్:** సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. 32 ఏళ్లుగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్న ఏచూరి 2015లో ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2005 - 2017 వరకు బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు.

**బాల్యం..**

ఆయన పూర్తిపేరు ఏచూరి సీతారామరావు. 1952 ఆగస్టు 12 చెన్నైలో వైదేహి బ్రాహ్మణులైన సర్వేశ్వర సోమయాజులు ఏచూరి,కల్పకం దంపతులకు జన్మించారు. తండ్రి సర్వేశ్వర సోమయాజులు ఏమారి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్లో ఇంజినీర్‌గా పని చేశారు. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారిణిగా ఉండేవారు. ఏచూరి బాల్యం ఎక్కువగా హైదరాబాద్‌లోనే సాగింది. భాగ్యనగరంలోని అల్ సెయింట్స్ హైస్కూల్లో ఆయన మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్లో చేరారు. 1970లో సీబీఎస్సీ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఎకనామిక్స్‌లో బీఏ పూర్తి చేశారు. జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అనంతరం అక్కడే పీహెచ్‌డీలో చేరారు. అయితే అప్పటికే దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించడం.. ఏచూరిని అరెస్ట్ చేయడంతో పీహెచ్‌డీ కొనసాగించలేకపోయారు.

**దాంపత్య జీవితం..**

సీతారం ఏచూరి రెండు వివాహాలు చేసుకున్నారు. ఆయన మొదటి భార్య ఇంద్రాణి మజుందార్ కాగా.. జర్నలిస్టు సీమా చిత్తీ రెండో భార్య. ఏచూరి రెండో భార్య సీమా చిస్తీ జర్నలిస్టు. తన భార్య తనకు ఆర్థికంగా సహకరిస్తుందని ఏచూరి ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. మొదటి భార్యకు ఒక కుమార్తె, కుమారుడు సంతానం. అయితే కుమారుడు ఆశిష్.. 2021 ఏప్రిల్ 22న కొవిడ్‌తో మరణించారు.

**రాజకీయ రంగ ప్రవేశం ఇలా..**

తప్పు జరిగితే సహించలేని మనస్థత్వం ఏచూరిది. అందుకే చిన్నప్పటి నుంచే రాజకీయాల్లోకి రావాలనే కుతూహలం ఉండేది. విద్యార్థిగా ఉన్నప్పుడే ఎస్ఎఫ్ఐ నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై సీపీఎంలో చేరారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ బాధితుల్లో ఏచూరీ కూడా ఒకరు. ఎమర్జెన్సీ సమయంలో ఆయన్ని పోలీసులు అరెస్ట్ చేశారు. జేఎన్‌యూ విద్యార్థి సమాఖ్యకు ఏచూరి మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరాత్తో కలిసి జేఎన్‌యూను వామపక్షాలకు కంచుకోటగా మార్చారు. అనంతరం ఎస్ఎఫ్ఎస్ఐ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. 1984లో సీపీఎం కేంద్ర కమిటీలో చేరారు. 1990లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, 2005లో వెస్ట్ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఎం మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేరళ విప్లవ సూర్యుడు వీఎస్ అచ్యుతానందన్‌కి ఏచూరి అత్యంత సన్నిహితుడు

**ప్రస్తుత రాజకీయాల్లో..**

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక రాజకీయాల ముఖస్వరూపం మారిపోయింది. అయితే ప్రస్తుత రాజకీయాలకు కావాల్సిన నాయకత్వ లక్షణాలను అలవర్చుకుంటూ ఏచూరి ఎదుగుతూ వచ్చారు. కొన్నిసార్లు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాల్లో కీలకంగా ఉన్నారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ ముసాయిదాను రూపొందించడంలో మాజీ కేంద్ర మంత్రి చిదంబరంతోపాటు ఏచూరి కీలక భూమిక పోషించారు. 2004లో అప్పటి యూపీఏ సర్కార్ నిర్మాణంలోనూ ఏచూరిది ప్రముఖ పాత్ర అని చెప్పుకోవచ్చు.

## రాజీనామాకు సిద్ధమే



**నమస్తే హైదరాబాద్ :** కోల్‌కతా, సెప్టెంబర్ 12: బెంగాల్‌లో ప్రభుత్వం, జూనియర్ డాక్టర్ల మధ్య ప్రతిష్ఠంభనకు గురువారం కూడా తెరపడలేదు. చర్చల నిమిత్తం జూనియర్ వైద్యులు పెట్టిన డిమాండ్లను బెంగాల్ ప్రభుత్వం నిర్ద్వంద్వంగా తిరస్కరించడంతో వైద్యులు చర్చా వేదికకు రావడానికి తిరస్కరించారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన సీఎం మమతా బెనర్జీ ప్రజల కోసం తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని ప్రకటించారు. డాక్టర్లతో చర్చల కోసం రెండు గంటల పది నిముషాల పాటు వేచి చూసిన ఆమె.. తర్వాత మీడియాతో మాట్లాడారు. 'నేను పదవిని లెక్క చేయను. ప్రజల కోసం రాజీనామా చేయడానికి సిద్ధం. అయితే జూనియర్ వైద్యుల సమ్మె కారణంగా నెల రోజులుగా స్తంభించిన వైద్య సేవల పునరుద్ధరణ జరిగి సాధారణ పరిస్థితులు

2లో

## పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన దాడిపై స్పందించిన హరీష్ రావు



**నమస్తే హైదరాబాద్ :** హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ ఇంటిపై.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన అనుచరులతో చేసిన దాడిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో స్పందించారు. దాడి విషయం తెలియగా.. సిద్దిపేట నుంచి హుటాహుటిన బయలుదేరి కౌశిక్ రెడ్డి నివాసానికి చేరుకున్న హరీష్ రావు.. దాడి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన హరీష్ రావు.. ప్రభుత్వంపై, పోలీస్ శాఖపై తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేను మాత్రం ముందస్తుగానే హౌస్ అరెస్ట్ చేశారని.. కానీ కాంగ్రెస్ కండువా కప్పుకున్న అరికెపూడి గాంధీని మాత్రం కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చి దాడి చేసే వరకు ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపించారు. కచ్చితంగా ఇది రేవంత్ రెడ్డి చేయించిన దాడేనని హరీష్ రావు ఆరోపించారు.దాడి జరిగేవరకు నిర్లక్ష్యం వహించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేసి.. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను హరీష్ రావు డిమాండ్ చేశారు. దాడి జరగకుండా అడ్డుకోకుండా విధుల్లో నిర్లక్ష్యం వహించిన పోలీసులపై చర్యలు తీసుకునేవరకు విడిచిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ దాడి విషయంలో అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ దాడిపై అటు సైబరాబాద్ సీపీకి, డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.

2లో

## సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు



**నమస్తే హైదరాబాద్ :** వామపక్ష యోధుడు, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి మరణం పట్ల మఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సీతారాం గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జాతీయ స్థాయికి ఎదిగిన అతికొద్ది మంది తెలుగువారిలో ఏచూరి గారి ప్రస్థానం ప్రత్యేకమైనదని సీఎం అభిప్రాయపడ్డారు. నాలుగు దశాబ్దాల ప్రజా జీవితంలో ఏచూరి గారు చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని, వారు లేకపోవడం దేశ రాజకీయాలకు తీరని లోటని తన సందేశంలో ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన దాడిపై స్పందించిన హరీష్ రావు

మరోవైపు.. నిత్యం రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ.. నిజంగానే తాను రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్టయితే.. వెంటనే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మందలించాలని సూచించారు. ఒక ఎమ్మెల్యేకే రక్షణ ఇవ్వలేని ప్రభుత్వం.. ఇక సామాన్యుల విషయంలో ఎలాంటి న్యాయం చేస్తారని ప్రశ్నించారు. ఈ ఘటనపై స్పందిచకపోతే.. రాహుల్ గాంధీని దేశ ప్రజలు నమ్మే పరిస్థితులు ఉండవన్నారు. రాహుల్ గాంధీ మాటలు కేవలం ఉత్తర కుమారుని ప్రగల్భాలేనని అనుకోవాల్సి వస్తుందన్నారు. తామే స్వయంగా.. మహారాష్ట్ర, బీహార్ ఇలా అన్ని రాష్ట్రాలు తిరిగి రాహుల్ గాంధీ గురించి చెప్పాల్సి వస్తుందని హరీష్ రావు హెచ్చరించారు. మరోవైపు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా కౌశిక్ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. పట్టపగలే ఎమ్మెల్యేపై హత్యాయత్నామా.. ఎటు పోతోంది తెలంగాణ అంటూ కేటీఆర్ ఆగ్రహం. ఫ్యాక్షన్, రౌడీ రాజకీయాలకు తెలంగాణను అడ్డాగా మార్చేస్తుంటే బాధేస్తోందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచి అరికెపూడి గాంధీ గూండాలతో దాడి చేయిస్తారా అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఎమ్మెల్యేకు కూడా రక్షణ లేకపోవటమేనా అని కేటీఆర్ ప్రశ్నించారు.

## రాజీనామాకు సిద్ధమే

నెలకొనాలని కోరుకుంటున్నాను' అని ఆమె పేర్కొన్నారు. 'కోర్టు పరిధిలో ఉన్న అంశాలు బహిరంగ పరచడం చట్ట విరుద్ధం. అందుకే చర్చలను లైవ్ టెలికాస్ట్ చేయాలంటూ వారు పెట్టిన డిమాండ్‌ను తిరస్కరించా. అయితే చర్చలను రికార్డు చేయడానికి మూడు కెమెరాలు ఏర్పాటు చేశా' అని మమత తెలిపారు. 'సమస్యను పరిష్కరించడానికి నేను చేయాల్సిన ప్రయత్నమంతా చేశా. బాధితురాలికి న్యాయం జరగాలని కోరుకుంటున్నా. అయితే వైద్యులను చర్చలకు రప్పించడంలో విఫలమైనందుకు, ఇన్ని రోజులుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు క్షమాపణ చెబుతున్నా. చర్చలకు వెళ్లవద్దంటూ జూనియర్ డాక్టర్లకు కొంతమంది వ్యక్తుల నుంచి ఆదేశాలు వస్తున్నాయి.' అని ఆమె అన్నారు.సీఎం వ్యాఖ్యలను జూనియర్ వైద్యులు ఖండించారు. ఆమె తన పదవి రాజీనామా గురించి ప్రస్తావించడం తీవ్ర అసంతృప్తికి గురి చేసిందని, రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఇక్కడకు రాలేదని అన్నారు. ఇప్పటికీ చర్చల ద్వారానే తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఎక్కడ చర్చలు నిర్వహించినా రావడానికి తాము సిద్ధమేనని స్పష్టం చేశారు.

## అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామెల్





నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 12 ) నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామం లో గణేష్ ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి భక్తులకి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా గణేష్ పూజలు నిర్వహించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని సూర్యాపేట- జనగామ జాతీయ రహదారి పక్కన గల న్యూ హైదరాబాద్ అమృత తుళ్య బెల్లం టి స్టాల్ మరియు పద్మావతి రెస్టారెంటు ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు చెడు అలవాట్లకు బానిసలు అవ్వకుండా చదువుకుంటూ ప్రభుత్వ ఉ ద్యోగం కోసం ప్రిపేర్ అవుతూనే, సమయాన్ని వృధా చేయకుండా స్వయం ఉపాధిని సృష్టించుకుని స్వశక్తితో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆకుల బుచ్చిబాబు,సుంకరి జనార్ధన్ బైరబోయిన మహారాజ్,పానుగంటి నరసింహారెడ్డి మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య యూత్ అధ్యక్షులు ఎల్మకంటి సోమన్న భయం వెంకన్న,కొండ మల్లేష్, ఎర్ర యాదగిరి,తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ భవన్ ముట్టడికి యత్నం

సెప్టెంబర్ 12 అధికార కాంగ్రెస్ మహిళా నాయకులు గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయమైన తెలంగాణ భవన్ ముట్టడికి యత్నించారు. రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత ఆధ్వర్యంలో మహిళలు తెలంగాణ భవన్ ముందుకొచ్చి కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ముట్టడికి యత్నించారు. అధికార పార్టీ మహిళా నాయకులు కావడంతో పోలీసులు చోద్యం చూస్తూ కూర్చున్నారు. వారి ముట్టడికి పూర్తిగా సహకరించారు. ఎలాంటి అడ్డంకులూ కల్పించలేదు. బీఆర్ఎస్ నాయకులను అభ్యంతరకరంగా వ్యాఖ్యలు చేస్తున్నా వారిని వారించలేదు. దీంతో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. వారందరూ మీడియాతో మాట్లాడిన తర్వాత వారిని పోలీస్ వాహనంలో అక్కడి నుంచి తరలించారు.

## శ్వేతార్క గణపతి స్వామి దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే నాయిని



కాజిపేట్ ,సెప్టెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్) కాజీపేట పట్టణంలో కొలువై ఉన్నటువంటి స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దేవాలయానికి విచ్చేశారు వీరిని దేవాలయ మర్యాదలతో దేవాలయ అర్చకులు పూర్ణ కలశం తో మంత్రోచ్చారణ తో స్వాగతం పలికారు ఈ సందర్భంగా దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణశర్మ మరియు దేవాలయ పరిపాలన నిర్వహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ మరియు కులకర్ణి మహేశ్వర శర్మ గాజవాడ అనంత ఆచార్యులు మల్లికార్జున శర్మ పాల్గొని వారికి పూజ నిర్వహించడం జరిగింది అనంతరం అన్ని దేవతా మూర్తులను దర్శనం చేసుకుని వేద ఆశీర్వచనాన్ని మరియు స్వామివారి చిత్రపటం శేష వస్త్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు హరికృష్ణ స్వామి ఆనంద్ కుమార్ త్రిపాటి రోహిత్ ఉపాధ్యాయ మనోజ్ త్రిపాఠి హర్షిత్ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మరియు విజయ శ్రీ రజాలి కార్పొరేటర్ గారు రంగు సుధీర్ శివ సుంచు అశోక్ మరియు తదితర పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది అనంతరం తీర్థప్రసాద విధారణ నిర్వహించడం జరిగింది

## తుంగతుర్తి లో వినాయక మండపాల వద్ద భక్తుల ప్రత్యేక పూజలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 12 :తుంగతుర్తి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద అంబటి గీత రవి దంపతులు ,గోపారపు ఇందిరా సత్యనారాయణ దంపతులు గురువారం వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, పారాయణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు ఎల్లబోయిన బిక్షం, ఈగ నాగన్న, తాటికొండ సీతయ్య, ఓరుగంటి శ్రీనివాస్, మాశెట్టి వెంకన్న, సురేష్, ఓరుగంటి సుభాష్, తల్లాడ సూర్య కళ బండారు విజయ పోలవరపు సరస్వతి నిర్మల తల్లాడ పద్మ రాణమ్మ సునీత తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘకాలం నాటి రాంపూర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం . ఎమ్మెల్యే కడియం



కాజీపేట సెప్టెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్ )కాజీపేట మండలం రాంపూర్ గ్రామ సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాంపూర్ లో అతి ప్రధానమైన సమస్య అయిన డంపింగ్ యార్డ్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరంగల్ మరియు కరీంనగర్ పట్టణానికి మధ్యలో నేషనల్ హైవే సమీపంలో 100 ఎకరాల స్థలాన్ని గుర్తించి ఈ డంపింగ్ యార్డ్ తరలించేందుకు ప్రయత్నాలు మొదలవుతున్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు. రాంపూర్ కు వచ్చే ప్రధాన రహదారిపై భారీ వర్షాల కారణంగా నీరు నిలిచిపోతున్నాయని, ఇంజనీరింగ్ అధికారులను పంపించి కాజ్ వే లేదా బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాంపూర్ గ్రామంలో రెండు వైకుంఠధామాలను ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలోని ప్రభుత్వ భూముల్లో ఇష్టానుసారంగా గుడిసెలు వేసుకుని ఆక్రమించుకోకుండా చూస్తానని, త్వరలోనే తహసిల్దార్ నీ పంపించి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు పట్టాలు ఇస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి మిషన్ భగీరథ మంచినీటి సమస్య పరిష్కరిస్తారని వెల్లడించారు. త్వరలో మున్సిపల్, ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలన్నీ కూడా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులకు సాయి రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన కొండల్ రెడ్డి



పోచారం సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ 6వ వార్డులోని డాక్టర్ ప్రకాష్ రావు నగర్ కాలనీలో సాధారణ నిధులు దాదాపు 5 లక్షల అంచనా వ్యయం తో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పనులకు స్థానిక కౌన్సిలర్ సింగిరెడ్డి సాయి రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి మాట్లాడుతూ దశలవారీగా అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమీషనర్ వీరారెడ్డి, ఏ ఈ మహిపాల్, కృష్ణమూర్తి, వెంకటరమణ, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, గుప్తా, వరికుప్పల వెంకటేష్, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సీజన్ ల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించిన ఏఎన్ఎం వసంత .

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో మండల డాక్టర్ మెడికల్ ఆఫీసర్ పూజ ఆధ్వర్యంలో. గురువారం ఏఎన్ఎం వసంత నిర్వహించిన సీజన్ ల్ వ్యాధులపై అవగాహన సదస్సు విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం వసంత మాట్లాడుతూ. వర్షాకాలంలో సీజన్ ల్ వ్యాధులైన మలేరియా. డెంగ్యూ చికెన్ గున్యా . బోదకాలు .వ్యాధులు. దోమల ద్వారా .వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున నీటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. మన ఇంటి ముంగట మురికి గుంతలు లేకుండా చూసుకోవాలని. ప్రతిరోజు ఇల్లును శుభ్రం చేసుకోవాలని సూచించారు. రోజు ఉదయం లేవగానే గోరించని నీళ్ల తాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, ఆశా వర్కర్, బీసీ హాస్టల్ వార్డెన్ ,తదితరులు పాల్గొన్నారు,



# ఘట్కేసర్ లో బిజెపి ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘట్కేసర్ మున్సిపాలిటీ సభ్యత్వ నమోదు కన్వీనర్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల అధ్యక్షులు చల్లవాదు ప్రవీణ్ రావు, సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కూరపాటి విజయకుమార్, ఇన్చార్జిలు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, నర్సింగ్ రావు, అచ్చిని నరసింహ, రాష్ట్ర నాయకులు గుండ్ల ఆంజనేయులు, రామోజీ, గొంగోళ్ల మహేష్, శ్రీరాములు, ప్రధాన కార్యదర్శులు గుండ్ల రామతీర్థ, ప్రభంజన్, శ్రీశైలం, మున్సిపల్ కార్యదర్శి సిద్దిరాజు, మంగు రాధిక, ఉమ్మడి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్నారు, రేపటి నుంచి అన్ని బూతులలో 200 మందితో సభ్యత్వం నమోదు చేయాలని



ప్రతి ఒక్క బూత్ స్థాయి కార్యకర్తలకు తెలియజేశారు.

# దేశం గొప్ప సెక్యులర్ రాజకీయ వేత్తను కోల్పోయింది.

- వామపక్ష ఉద్యమానికి తీరని లోటు
- ఏచూరీకి సిపిఎంహనుమకొండ జిల్లా కమిటీ నివాళులు



హనుమకొండ, సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్)ఢిల్లీ లోని ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వస విడిచిన కామ్రేడ్ సీతారాం ఏచూరీ మరణం భారత దేశ్ రాజకీయాలకు, కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి అన్నారు. గురువారం సీతారాం ఏచూరీ మరణ వార్తా విని పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి కి లోనైనారు. పార్టీ జిల్లా కార్యాలయం తో పాటు వివిధ ఏరియాలలో ఉన్నటువంటి పార్టీ జెండాలను అవనతనం చేసారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పింహెచారు. ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి మాట్లాడుతో విద్యార్థి దశ నుండి రాజకీయాలకు ఆకర్షితుడై జేఎన్టీయూ లో అర్థశాస్త్రం లో గోల్డమెడల్ సాధించి, పిహెచ్డి ని చేస్తున్న కాలంలో ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడి చదువుకు స్వస్తి పలికి కమ్యూనిస్ట్ ఉద్యమంలో నటి నుండి నేటి వరకు అనేక స్థాయిలలో పని చేసి జాతీయ ప్రధాన కార్యదర్శి గ కొనసాగుతున్నారు. రాజ్య సభ లో 12 సంవత్సరాల పాటు ఉండి ఉత్తమ పార్లమెంటేరియన్ గ దేశానికి సేవలందించిన గొప్ప నాయకుడు ఏచూరీ అని చక్రపాణి కొనియాడారు. నేపాల్ లో మావోయిస్టులతో చర్చలు జరిపి ప్రచండ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడడానికి కీలక పాత్ర పోషించారు. అలాగే పార్టీ ఉద్యమానికి ఎనలేని సేవలు చేసారు. పార్టీ లోని క్యాడర్ చైతన్యానికి, సమాజ పురోగమనానికి అనేక అంశాలపై పుస్తకాలూ విరివిగా వ్రాశారన్నారు.
ఈ మధ్య కాలంలో హనుమకొండ, వరంగల్ జిల్లా లో జరిగిన భూపోరాటాలకు, రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్బంగా రాష్ట్ర పార్టీ నిర్వహించిన జనచైతన్య యాత్ర ప్రారంభానికి, కాకతీయ యూనివర్సిటీ లో నిర్వహించిన సెమినార్ కి సీతారాం హాజరైనారని తెలిపారు. ఇక్కడ జరిగే ఉద్యమాలకు తన తోడ్పాటును అందించారు. ఆయన ఆశయ సాధన కోసం ఉద్యమించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, గొడుగు వెంకట్, కాడబోయిన లింగయ్య, జిల్లా నాయకులు వాంకుడోతు వీరన్న, మంద సంపత్, ట్.సీతారాం, కుక్కమూడి రవీందర్, కే.కుమారస్వామి, వల్లెపు రాజు, కారు ఉపేందర్, మంద మల్లేశం, స్టాలిన్, ఎం.రమాదేవి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయండి

–హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

హనుమకొండ, సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. గురువారం గణేష్ నిమజ్జన ప్రదేశాలైన కాజీపేట పరిధిలోని బంధం చెరువు, హనుమకొండ లోని సిద్దేశ్వర గుండం, హసన్పర్తి లోని పెద్ద చెరువులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేల తో కలిసి నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్తు దీపాలను, బ్యారీకేడింగ్ ను ఏర్పాటు చేయాలని, క్రేన్లు, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని, వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను



ఆదేశించారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా డిసిపి సలీమా, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దుబ్బాక సంజీవరెడ్డికి ఘనంగా నివాళులు అర్పించిన సిపిఐ ఎంఎల్ ప్రతిఘటన పార్టీ జిల్లా కార్యదర్శి దొంతమల్ల రాములు



నాగారం నమస్తే హైదరాబాద్ :(సెప్టెంబర్ 12) మండల పరిధిలోని పసునూరు గ్రామ వాస్తవ్యులు అమరజీవి కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రతిఘటన పార్టీ జిల్లా కార్యదర్శి దొంతమల్ల రాములు బుధవారం రాత్రి ఆయన స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంజీవరెడ్డి తను నమ్మిన సిద్ధాంతం కోసం ఉపాధ్యాయ వృత్తిని వదిలి ప్రజల పక్షాన పోరాడిన గొప్పయోధుడని కొనియాడారు. ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేసిన నాయకుడని బూటకపు ఎన్కౌంటర్ లో చంపివేయడం సిగ్గు చేటు అని అన్నారు. దుబ్బాక సంజీవరెడ్డి వర్ధంతి వేడుకలు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించడాన్ని సిపిఐ ఎంఎల్ ప్రతిఘటన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. సంజీవరెడ్డి న్యూ డెమోక్రసీ సిద్ధాంతాలకు వ్యతిరేకి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు నల్లెడ మల్లారెడ్డ పోరెండ్ల మల్సూర్ అరుణక్క ఎనగందుల ముత్తయ్య ఆవుల మల్లయ్య సముద్రాల యాదగిరి జలగం లక్ష్మయ్య ఎస్ కే సైదులు కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం నిర్వహించిన గోరకంటి రవీందర్



ఘట్కేసర్ సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని, శ్రీనివాస కాలనీలో గోరకంట రవీందర్ ఆధ్వర్యంలో లింగాలకుంట యూత్ విఘ్నేశ్వరుని వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొరకంటి కుటుంబ సభ్యులు, లింగాల కుంట సభ్యులు, తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ నవీన్, ఎమ్ ఈశ్వర్, ఉదయ్, జి శ్రేయస్, అఖిల్, అభి, గౌరవ్, భరత్, విశాల్, విమల్, రిషికేష్, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల లో అన్నదానం నిర్వహించిన కరస్పాండెంట్ పాండు కృష్ణ యాదవ్

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి . ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో భగవంతుని పూజిస్తూ ఆటపాటలతో అలవిస్తున్నారు. గురువారం కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో. వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని. పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న , ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ఎం ఎన్ ఆర్ నగర్ లో అన్నదాన కార్యక్రమం



కాజీపేట్, సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్ )కాజీపేట మండలం మడికొండ ఎమ్మెన్నార్ నగర్ కమిటీ హాల్ వద్ద ఉన్నటువంటి వినాయకుని పులిహోర దద్దోజనం లడ్డూలు కాలనీవాసులకు మడికొండ హెడ్ కానిస్టేబుల్ జి. జయరాజు ప్రసాదం దాదాపు 50 మందికి అందించడం జరిగింది అనంతరం హెడ్ కానిస్టేబుల్ ను కాలనీవాసులు అభినందించారు

# ఓటరు జాబితాలో వార్డుల వారిగా మార్పులు చేర్పులు సరిచేసుకోవాలి

ఎంపీడీవో ధారా శ్రీనివాస్



నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 12) ఓటరు జాబితాలో వార్డుల వారీగా మార్పులు చేర్పులు,తప్పొప్పులు ఏమైనా ఉంటే సరి చేసుకోవాలని ఎంపీడీవో ధారా శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగారం మండలానికి సంబంధించి అన్ని గ్రామాల ఓటరు జాబితాలు సిద్ధం చేసి ఈనెల 13 తారీఖు శుక్రవారం రోజున డ్రాఫ్ట్ పబ్లికేషన్ లిస్టులు, వార్డులవారీగా డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్స్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లలో పెట్టడం జరుగుతుందని,ప్రజలు అందరూ పరిశీలించుకుని ఏమైనా తప్పొప్పులు, మార్పులు చేర్పులు ఉంటే ఆయా గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శి లకు తెలియచేసి సరిచేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

# సెటిల్‌మెంట్ల కోసమే అరెకపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరారు : ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : భూ పంచాయితీలో సెటిల్‌మెంట్ల కోసమే అరెకపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరారని కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ బీఫాంపై గెలిచి కాంగ్రెస్‌లో ఎలా చేరతావని నిలదీశారు. ధైర్యం ఉంటే ఎమ్మెల్యే గాంధీ హోపదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. ఎన్నికల్లోనే ఎవరి సత్తా ఏంటో తేలిపోతుందని పేర్కొన్నారు. అరెకపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే గాంధీ తెలంగాణ భవన్‌కు రావాలని డిమాండ్ చేశారు. అక్కడి నుంచి ఇద్దరం కేసీఆర్ వద్దకెళదామని చెప్పారు. శుక్రవారం హొఉదయం పార్టీ కార్యకర్తలతో కలిసి అరెకపూడి గాంధీ ఇంటికెళ్తామని తెలిపారు.గాంధీ తమ పార్టీలోనే ఉన్నానని చెబుతున్నందునే ఆయన ఇంటికెళ్తామని కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన్ను సాదరంగా తోడ్కొని కేసీఆర్ ఇంటికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

# సీతారాం ఏచూరికి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు



నమస్తే హైదరాబాద్ : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి మరణం దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,ఐఎఫ్ టియూ జిల్లా నాయకులు శీలం స్వామి లు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం సిపిఎం ఉద్యమానికే కాకుండా దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని అన్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. గత 40 సంవత్సరాల నుండి దేశ రాజకీయాల్లో విద్యార్థి ఉద్యమాల నుండి మొదలుకొని యువజన,కార్మిక ప్రజా పోరాటాల్లో కీలక పాత్ర పోషించారని దేశం ఒక సామాజిక వేత్తను కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సహాయ కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి, నాయకులు వేముల లక్ష్మయ్య,చింతల నర్సింహ,పోలేపాక గణేష్,బత్తుల వెంకటేశం,సీఐటీయూ పట్టణ నాయకులు సింగారపు వెంకటేశం, ఈతాప శ్రీనివాస్,మేకల మల్లేశం, ఎస్ ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మైసోళ్ల నరేందర్,సాయికుమార్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్షన్ సొసైటీ వారి చేనేత వస్త్ర ప్రదర్శన , అమ్మకం...



నమస్తే హైదరాబాద్ : నేషనల్ ఫిక్కీ ఫ్లో అనుష్కం ఢిల్లీలో నిర్వహించిన ఎగ్జిబిషన్ లో పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్,ఇక్కత్,ప్రొడక్షన్ సొసైటీ పుట్టపాక చేనేత వస్త్రాలను ప్రదర్శించినారు. పుట్టపాకలో తయారైన తేలియా రుమాల్ వస్త్రాలను సిల్క్,చీరలు,ఫ్యాబ్రిక్స్,డ్రెస్ మెటీరియల్,దుపట్టాలు,డబల్ ఇక్కత్ చీరలు,సికో అండ్ సిల్క్ ఫ్యాబ్రిక్స్,మొదలైనవి వస్త్రాలను అమ్మకం జరిపినారు.చేనేత వస్త్రాలకు తగు ప్రాధాన్యత నిస్తూ ఢిల్లీలో వస్త్రాల అమ్మకాలకు అవకాశం కల్పించిన ఫిక్కీ ఫ్లో సభ్యులు మ్రినాలని శాస్త్రి హైదరాబాద్,శీతల్ టిబ్రివాల ఢిల్లీ వారు సహకరించి,ఢిల్లీలో నేషనల్ ఫిక్కీ ఫ్లోలో ఎగ్జిబిషన్ నిర్వహించటకు అవకాశం ఇచ్చి చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ అవకాశం కల్పించి,చేనేత కళాకారులకు పని కల్పించే విధంగా చేస్తున్నందున వారికి పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్,ఇక్కత్ ప్రొడక్షన్స్ సొసైటీ అధ్యక్షులు శ్రీమతి సామల విజయలక్ష్మి ధన్యవాదాలు తెలియజేసినారు. ఈయొక్క ఎగ్జిబిషన్లో సామల విజయలక్ష్మి తో పాటు సామల భాస్కర్,హర్షిత్ పాల్గొన్నారు.

# యు డైస్ పై ప్రధానోపాధ్యాయులకు అవగాహన సమావేశం.

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలో ప్రతి సంవత్సరం అందించే న్యూ డేస్ ప్లస్ పాఠశాల మౌలిక వసతులపై సమగ్ర సమాచారం లు భాగంగా 2024 25 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర సమాచారంను అందించే నివేదికపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎం ఎం ఓ కళావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులకు ఆన్లైన్లో చేయు పద్ధతిపై నివేదించు పూర్తి సమాచారంను ఎంఐఎస్ కోఆర్డినేటర్ గోలి రవీందర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలోని పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు విష్ణు, రాజేంద్ర కుమార్, ఉన్నత



పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శివాజీ శ్రీనివాసులు, నల్ల నాగుల రాజు, ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య బుర్ర రమేష్, ఎమ్మార్సీ సిబ్బంది యక స్వామి, రామచందర్ ,మంజుల, నర్సింలు, యాకయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# భద్రాద్రి కొత్తగూడెం ఎన్ కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి




## సిపియూఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 12 :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలని సిపియు ఎస్ఐ దళిత బహుజన శ్రామిక విముక్తి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. విప్లవ ద్రోహి ఇచ్చిన సమాచారంతో దళం సేద తీరుతున్న సమయంలో ఏకపక్షంగా కాల్పులు జరిపి ఎన్ కౌంటర్ అని కట్టుకథ అల్లుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్ కౌంటర్ పై హైకోర్టు జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖనిజ సంపదను బహుళ జాతి సంస్థలకు అప్పగించేందుకు కేంద్ర, రాష్ట్ర ల బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఇందులో భాగంగానే ఎన్ కౌంటర్ జరిగిందని ధ్వజమెత్తారు. ఆదివాసీలను ఎన్ కౌంటర్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చంపుతున్న.. నక్సలైట్ ఎజెండానే తమ ఎజెండా అని చెబుతున్న ఆదివాసి బిడ్డ మంత్రి సీతక్క నోరు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్ కౌంటర్ ప్రాంతాలకు వెళ్లి మృతుల అంత్యక్రియలు జరిపించి శాసనసభలో ఆగ్రహించి ఏడ్చిన సీతక్క మంత్రి పదవి దక్కిన తర్వాత ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రజలు ప్రజాస్వామికవాదులు విద్యార్థులు కవులు ఎన్ కౌంటర్ లు, అక్రమరస్తులు లేని రాష్ట్రం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మావోయిస్టు పార్టీ లచ్చన్న తో పాటు అమరులు అయిన ఆరుగురు కామ్రేడ్లకు సిపియు ఎస్ఐ పార్టీ తరపున విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు.

# కౌశిక్‌రెడ్డి పెద్ద బ్రోకర్.. ఒక కోవర్ట్. ..దొంగ : శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : కౌశిక్‌రెడ్డి లాంటి కోవర్టులకు తన గురించి మాట్లాడే అర్హత లేదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు..బుధవారం నాడు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెకపూడి ఇంటికి వెళ్తానని, గాంధీ ఇంటికి వచ్చి బీఆర్ఎస్ కండువా కప్పుతానంటూ కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు అరికెపూడి గాంధీ ఘాటుగా స్పందించారు. ఒకవేళ కౌశిక్ రెడ్డి కనుక 11 గంటలకు తన ఇంటికి రాకపోతే తానే 12 గంటలకు ఆయన ఇంటికి వెళ్తానన్నారు .దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఇంటి వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.కొండాపూర్లోని ఎమ్మెల్యే పాడి కౌశిక్రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఆయన నివాసం నుంచి బయటకు రాకుండా పోలీసులు బందోబస్తూ ఏర్పాటు చేశారు.

కౌశిక్‌రెడ్డి పెద్ద బ్రోకర్.. ఒక కోవర్ట్. ..దొంగ........

కౌశిక్ రెడ్డి పెద్ద బ్రోకర్.. ఒక కోవర్ట్. కౌశిక్ రెడ్డి దొంగ అని ఎన్నికల్లో గెలిపించకపోతే చనిపోతానని భయపెట్టి ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్‌రెడ్డి లాంటి బ్రోకర్లకు తన గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.ఒకవేళ కౌశిక్ రెడ్డి కనుక 11 గంటలకు తన ఇంటికి రాకపోతే తానే 12 గంటలకు ఆయన ఇంటికి వెళ్తానన్నారు. తాను బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచాననే విషయం అందరికీ తెలుసు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు తనను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు.. తనకు కేసీఆర్‌తో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కేసీఆర్ తనకు ప్రాధాన్యతను ఇచ్చారని, ఆయనను ఎప్పటికీ గౌరవిస్తామన్నారు. కానీ పార్టీలో కొంతమంది బ్రోకర్లు ఉన్నారని మండిపడ్డారు. ప్రజల మధ్య కౌశిక్ రెడ్డి చిచ్చు పెడుతున్నాడని గాంధీ



ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మహిళా గవర్నర్ ను అవమానపర్చావు.. ప్రతిసారి మహిళలను కించపర్చేలా మాట్లాడుతున్నాడు. నీకు తల్లి, చెల్లి లేదా? అంటూ కౌశిక్ రెడ్డిపై అరికెపూడి గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డీ, కేసీఆర్ లు తనకు వందరోజులు భారతీయుడి పాత్ర ఇస్తే కౌశిక్ రెడ్డి లాంటి చీడపురుగులని ఏరిపారేస్తానని ,సమాజాన్ని శుద్ధి చేస్తానని అరెకపూడి గాంధీ అన్నారు. అనర్హత వేటు అంశంపై స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. న్యాయస్థానాలను గౌరవమిస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

తన అనుచరులతో కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ....

ఉదయం 11గంటల వరకు కౌశిక్ రెడ్డి రాకపోవటంతో ఎమ్మెల్యే గాంధీ తన అనుచరులతో కలిసి కొండాపూర్ లోని కౌశిక్ రెడ్డి నివాసానికి వెళ్లారు. పెద్ద సంఖ్యలో గాంధీ అనుచరులు కౌశిక్ రెడ్డి నివాసంవైపు దూసుకురావడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అరెకపూడి గాంధీ పోలీసులను తోసుకొని లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. గాంధీ అనుచరులు కౌశిక్ రెడ్డి ఇంటి గేటును బద్దలు కొట్టేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు అడ్డుకోవటంతో కౌశిక్ రెడ్డి నివాసం గేటు ఎదుటే అరికపూడి గాంధీ, ఆయన వర్గీయులు బైఠాయించారు. దీంతో పోలీసులు గాంధీని బలవంతంగా అదుపులోకి తీసుకొని మాధాపూర్ స్టేషన్ కు తరలించారు.

# వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ కు సన్మానం



నమస్తే హైదరాబాద్ : వలిగొండ పోలీస్ స్టేషన్ కు ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్ఐ యుగంధర్ గౌడ్ కు మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిట్టల గణేష్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తెపు శేఖర్, నిమ్మల శేఖర్, మారబోయిన అంజయ్య, మారబోయిన పరుశురాం, గుర్రాల రాములు, పిట్టల కుమార్, బుంగమట్ల వెంకటేష్, మారబోయిన మత్స్యగిరి, నిమ్మల ప్రసాద్, చెవ్వ నాగరాజు, నిమ్మల సురేష్, నిమ్మల నవీన్, చెవ్వ శివ, బొల్లెబోయిన వంశీ తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..